బంజారా గిరిజనుల అభివృద్ధికి

**కాంగ్రెస్ ప్రత్యేక కృషి..**

కాంగ్రెస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్



02లో



# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 08 ఏప్రిల్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08




### సౌకర్యాలు లేక సతమతం



అంగడి బజారులోన కూరగాయలు, మాంసం షెడ్లు లేక గొర్లు,మేకలు, బర్లు, ఆవులు క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. పరిస్థితి ఫలితంగా ఎండలో, వానల్లోనూ రోడ్లపై ఉండాల్సి వస్తుంది. ఎండాకాలంలో ఎండుతూ వానాకాలంలో తడుస్తున్న గ్రామ పంచాయతీ కనీస వసతులు కల్పించడం లేదు.సంతకు వచ్చే మూగజీవాలుకు తాగునీటి తొట్టెలు. వ్యాపారులు వినియోగదారులకు మంచినీటి కుళాయిలు లేవు, కనీస కావలసిన సవలత్ ఉండాలి.

**వ్యాపారి రమేష్**
**మద్దిరాల మండలం, గుట్టకాడి తండ.**

# దశాబ్దాల సంతకు సౌకర్యం కరువు

**షెడ్లు,మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయం లేక ఇక్కట్లు**

**నూతనకల్ ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** దశాబ్దాలుగా కొనసాగుతున్న సంత(అంగడి) నూతనకల్ మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో ప్రతి ఆదివారం సంత వేలల్లో వ్యాపార లావాదేవీలు కొనసాగుతాయి. ఇంత ప్రధాన్యత ఉన్న అంగడిలో అవసరమైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వ్యాపారులకు, ప్రజలకు ఇబ్బందిగా మారింది. ప్రధానంగా మహిళలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. అలాగే ఆయా మండలాల నుంచి చిరు వ్యాపారులు, వినియోగదారులు ఈ సంతకి వస్తారు. సంతలో కనీస సౌకర్యాలు లేవు, వ్యాపారులకు శాశ్వత షెడ్లు, గద్దెలు,మంచినీటి సదుపాయం మరుగుదొడ్లు,లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. పార్కింగ్ సౌకర్యం లేక ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. కనీస సౌకర్యాలు కల్పించడంలో గ్రామపంచాయతీ అధికారులు విఫలమవుతున్నారు. దీంతో ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. ప్రతి ఏడాది వేలం నిర్వహించగా ఏం పట్టిపట్టనట్టుగా నిబంధనకు ఇష్టానుసారం గుత్తేదారునిదే హవా కొనసాగుతుంది. ఈ ఏడాది నిర్వహించిన 8.91 లక్షల వేలంలో అంగడిలో కనీస సౌకర్యాల పైన కూడా అధికారులు దృష్టి సారించడం లేదని ప్రతి ఏడాది మంచి ఆదాయం చేరుకున్న సౌకర్యాలు మాత్రం శ్రద్ధ చూపడం లేదు.ఈనెల 13వ తేదీన వేలం ముగిసిపోతుంది. వచ్చే వేలం పాటకైనా అంగడిని అభివృద్ధి చేస్తాడో లేదో చూడాలి మరి....



## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే గడ్డం వినోద్

**మంచిర్యాల ప్రతినిధి ఎప్రిల్ 7 (నినాదం న్యూస్):** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 4వ వార్డులో ఆదివారం గౌస్ ఎ అజమ్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ నిర్వాహకులు మహ్మద్ ముక్తార్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ఉపవాసాలు ఉంటారని,ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు తనను ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వేసవికాలంలోను ఎంతో పవిత్రంగా ఉపవాసాలు ఉండే ముస్లిం సోదరులు ఆరోగ్యవంతంగా ఉండాలని ఆ అల్లాను ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ముఖ్య నేతలతో సీఎం రేవంత్ రెడ్డి



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 (నినాదం న్యూస్):** లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు,కార్యాచరణ,క్షేత్రస్థాయిలో కార్యకర్తలు,నాయకులకు బాధ్యతల కేటాయింపు తదితర అంశాల పై ఈ ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదు వారినివాసంలో అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, సహాచర ఎమ్మెల్యేలు స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రెడ్డి,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ల తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కో- ఆర్డినేటర్ ఆనంద్ కుమార్,బొడ్డు సునీత,వర్ధన్నపేట నియోజకవర్గం ఇన్చార్జి నమ్మిండ్ల శ్రీనివాస్, డాక్టర్ రియాస్,వరంగల్‌పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్ధి కడియం కావ్య,తదితరులు పాల్గొన్నారు.


**ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక**

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు....

02లో

## నూతన అధ్యక్షుడిగా ఎలాల జలపతి రెడ్డి



**మల్లాపూర్, ఏప్రిల్ 07 (నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా కిషన్ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా మల్లాపూర్ మాజీ జెడ్పిటిసి ఎలాల జలపతి రెడ్డి ని రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి నియమించారు. సహకరించిన నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు కు జలపతి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## హెల్త్ క్యాంపును ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి.




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** సుభాష్ నగర్ డివిజన్ ఎస్వీ కోఆపరేటివ్ సొసైటీలో మెడ్ విజన్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్ ను మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా హెల్త్ క్యాంపులను స్థానిక ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శివాజీ , ఎస్ వి కార్పొరేషన్ అధ్యక్షులు వాసు రెడ్డి, జాయింట్ సెక్రటరీ బసవరాజు, చెన్నయ్య, కరుణ కర్, శేషు, పద్మాలత రెడ్డి, సుభాష్ నగర్ బి.ఆర్. స్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కారును ఢీకొట్టిన డిసిఎం



**ఆళ్లపల్లి ఏప్రిల్ 7 నినాదం న్యూస్:** డీసీఎం స్పీడ్ గా వచ్చి కారును ఢీ కొట్టిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే నామవరపు అంజయ్య ఖమ్మం నుండి టెంట్ హౌస్ సామాను గుండాలకు తీసుకు వెళ్తున్న క్రమంలో గుండాల వైపు నుంచి కారు ఎదురుగా వస్తుండగా కాచనపల్లి పోలీస్ స్టేషన్ వద్ద డీసీఎం డ్రైవర్ స్పీడుగా వచ్చి కారుని ఢీకొట్టారు కారులో ఉన్న మహిళ స్వల్ప గాయాలతో బయటపడ్డది స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ రతీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వినికిడి మేసిన్‌లను అందించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి.



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** సూరారం కాలనీ లూయిస్ బ్రెయిలీ భవన్ లో సుభాష్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి చొరవతో ఆశ్రయ్ ఆకృతి ఆస్పత్రి వారి సౌజన్యంతో వినికిడి లోపం ఉన్నవారికి కావలసిన పరీక్షలు నిర్వహించి హియరింగ్ పరికరాలు ఉచితంగా అందజేశారు.కార్యక్రమంలో ఆశ్రయ్ఆకృతి ప్రాజెక్టు కోఆర్డినేటర్ హరి కృష్ణ, డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, డాక్టర్లు లూయిస్ బ్రెయిలీ కమ్యూనిటీ హాల్ సభ్యులు అంజయ్య, నరేందర్ రెడ్డి, శివాగౌడ్, విజయ్, వెంకట్ రెడ్డి, రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిల న్యాయమైన హక్కుల కోసం ఉద్యమించాలి



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** దేశంలో మెజారిటీ వర్గమైన బిసి ల న్యాయమైన హక్కులకై రాజకీయ పార్టీలన్నీ తమ వైఖరిని స్పష్టం చేయాలని జిల్లా బిసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఆదివారం మంచిర్యాల అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రారంభమైన బిసి చైతన్య యాత్రను సీనియర్ బిసి ఉద్యమ నాయకురాలు పేరం అలేఖ్య జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు బిసి బిడ్డల న్యాయమైన హక్కులను నిలబెట్టే వారినే రాబోయే ఎన్నికల్లో బిసి వర్గ ప్రజలు గెలిపిస్తారని తెలిపారు.బిసి లు ఎంతో కాలం నుండి ఎదురు చూస్తున్న బిసి జనగణనని జాతీయస్థాయిలో చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ దేశంలో కుక్కలు,కోళ్లు,మేకలకి లెక్కలు ఉంటాయి కానీ,బిసి ల లెక్కలు తీయడంలో రాజకీయ నాయకులకు ఇబ్బంది ఏమిటని ఆమె ప్రశ్నించారు.మెజార్టీ వర్గమైన బిసి ల ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు అగ్రవర్ణాలకు అనుకూలమైన మనువాద ఎజెండానే అమలు చేస్తున్నారని ఆమె విమర్శించారు. బిసి హితం కోరుకునే వారికే దేశాన్ని పాలించే హక్కు ఉందని ఆమె హెచ్చరించారు.బిసి జనగణనతో పాటు రిజర్వేషన్ల పెంచి,చట్ట సభల్లో అగ్రవర్ణ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మెజార్టీ వర్గమైన బిసి ప్రజల్లో చైతన్యం వస్తేనే దేశాభివృద్ధి సాధ్యమని తెలి పారు. మహాత్మ పూలే అందించిన బహుజన చైతన్యాన్ని బిసి ప్రజలు నేడు స్వీకరించాలని కోరారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా జరుగనున్న బీసీ చైతన్య యాత్రలో ప్రజలని చైతన్య పరుస్తామని తెలిపారు.బిసి లకు టిక్కెట్ల కేటాయింపు విషయంలో ఆయా రాజకీయ పార్టీల కపట వైఖరిని ప్రజలు గుర్తిస్తున్నారని, ఐక్య ఉద్యమం ద్వారానే సమస్యల పరిష్కారం సాధ్యమని,బిసి ఐక్యవేదిక అందుకు పాటు పడుతుందని తెలిపారు.కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ వద్దేపల్లి మనోహర్, సీనియర్ నాయకులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజే శం, బుద్ధి చంద్రమౌళి,ె ఎద్దపల్లి కోటిలిం గం, శంకరయ్య,నీరటి రాజన్న, సోమయ్య, దండె భూమన్న,వేముల మల్లేష్,ఆడెపు గణేష్,చిందం వెంకటేష్,నస్పూరి అఖిల్, ఏదులాపురం రాజు, కొట్టె నటేశ్వర్, చల్లమల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**సుల్తానాబాద్, ఏప్రిల్ 08 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని శాస్త్రి నగర్ లో బోడ్రాయి వి గ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ట్రస్టు అధ్యక్షుడు డా,ఏగోలపుసదయ్యగౌడ్ మాట్లాడుతూ ఎండా కాలంను దృష్టిలో పెట్టుకుని బోడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం మా ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసానన్నారు. భక్తులు,గ్రామస్థులు సదయ్య గౌడ్‌కు చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు వేగోళం ఓంచందర్ గౌడ్, బుర్ర సతీష్ గౌడ్,బుసారపు సంపత్, ముక్కెర్ల సురేందర్, విజ్జగిరీ కొమురయ్య,బండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బంజారా గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రత్యేక కృషి..

### కాంగ్రెస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్) :** గత ప్రభుత్వ హయాంలో బంజారా, గిరిజనుల సంక్షే మాన్ని విస్మరించారని, కాంగ్రెస్ ప్రభుత్వం బంజారా గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తుందని కాంగ్రెస్ ఎంపీ అభ్య ర్థి జీవన్ రెడ్డి అన్నారు. ఆది వారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో నిర్వహించిన బంజారా గిరిజన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులో గిరిజనుల పాత్ర కీలకమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు రిజ ర్వేషన్ కల్పించడంలో చాలా సంవత్సరాలు కాలయాపన చేసిందని మండిపడ్డారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించేలా బంజారా, గిరిజనులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, ఈరవత్రి అనిల్, గడుగు గంగాధర్, నగేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక

- **పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు....**
- **ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పద్మనాయక కల్యాణ మండపంలో ఇఫ్తార్ విందు..**





**సుల్తానాబాద్, ఏప్రిల్ 08 (నినాదం న్యూస్):** రంజాన్ పవిత్ర మాసంలో ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతిక అని, హిందూ, ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొంది స్తాయని పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. ఈమేరకు ఆదివారం రాత్రి సు ల్తానా బాద్ మండల కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ 30 రోజులపాటు ముస్లిం లు కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని, ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసామన్నారు. రాబోయే రంజాన్ పండుగను ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, సుల్తానాబాద్ పట్టణ కౌన్సిలర్స్, అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు,గాజుల రాజమల్లు, బిరుదు కృష్ణ, దామోదరరావు, అబ్బయ్యగౌడ్, శ్రీగిరి శ్రీనివాస్, చిలుక సతీష్, అమిరిశెట్టి రాజలింగం, పన్నాల రాములు, దుగ్యాల సంతోష్ రావు, మస్రత్, కలిమ్, రఫిక్, ఫాహీం, మోబిన్, బాబా, ఫరి క్,అసిఫ్, కుమార్ కిషోర్, మైనారిటీ నాయకు లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలి..



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గల మాదిగలు అన్ని రంగాలలో అడుగడుగునా వివక్షతకు గురి అవుతున్నారని తమను కూడా గుర్తించి అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మాదిగ హక్కుల దండోరా నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నేటి సమాజంలో మాదిగలు అభివృద్ధికి ఆమడ దూరంలో నెట్టి వేయబడి కడు బీదరికాన్ని అనుభవిస్తున్నారని,నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో,నేటి తెలంగాణ రాష్ట్రంలో కూడా మాదిగల బతుకులు మారలేదని అన్నారు.తెలంగాణ వస్తే మన బతుకులు బాగుపడతాయని అనుకున్నామని,అందుకే తాము కూడా తెలంగాణ పోరాటంలో అగ్రభాగాన నిలబడ్డామని,ఏ కులానికి తీసిపోని విధంగా తమ పాత్రను పోషించి త్యాగాలు చేశామని తెలిపారు. కానీ వచ్చిన తెలంగాణాలో మా బతుకులు బాగుపడకపోగా మరింతగా దిగజారాయని,నాడు ఉద్యమం నడుస్తున్న కాలంలో సామాజిక తెలంగాణ కావాలని నినదించాం,తెలంగాణ వచ్చిన తర్వాత కూడా మాదిగల బతుకులు మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు.నేటి ప్రజా పాలన ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరగాలని కోరారు.హైదరాబాద్ లో మాదిగలకు ప్రత్యేక ఆత్మగౌరవ భవనం నిర్మించాలని,మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీ కేటాయించే టికెట్ లలో తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని,అదేవిధంగా మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని,అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఎస్సి బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేసి,సొంత స్థలంలో ఇల్లు కట్టుకునే మాదిగలకు బ్యాంక్ అకౌంట్ కి సంబంధం లేకుండా10లక్షల రూపాయలు మంజూరు చేయాలని కోరారు. అంతేకా కుండా మూతపడిన లీడ్ క్యాప్ ని వెంటనే పునః ప్రారంభించాలని ముఖ్య మంత్రిని కోరినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి వినతి పత్రం అందజేసిన వారిలో మాదిగ జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ మాదిగ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత శ్యామ్ తదితరులు ఉన్నారు.

## వెంకట్రావు వల్లనే
# ఐఎన్‌టియుసి భ్రష్టు పట్టింది



**మంచిర్యాల ప్రతినిధి ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే మళ్లీ ఇబ్బంది లేనని, ఆయనను పార్టీలో చేర్చుకొని పార్టీ పరువును తీయొద్దని పలువురు సింగరేణి రిటైర్డ్ కార్మికులు ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు.మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు అధ్యక్షతన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నేత వెంకట్రావ్ మాట్లాడుతుండగా అక్కడే ఉన్న పలువురు రిటైర్ సింగరేణి కార్మికులు లేచి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తు గొడవ చేశారు. ఆయనను తిరిగి కాంగ్రెస్ లో చేర్చుకోవద్దని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.సింగరేణిలో ఎంతో పటిష్టంగా ఉన్న ఐ ఎన్ టి యు సి సంఘాన్ని భ్రష్టు పట్టించి,పలువురు సింగరేణి కార్మికులను సంస్థను నాశనం చేశాడని వారు ఆరోపించారు.దీంతో సమావేశంలో కాసేపు గందరగోళం నెలకొంది.ఎమ్మెల్యే ప్రేం సాగర్‌రావు ఆందోళనకు దిగిన వారందరిని పక్కకి తీసుకువెళ్లి సముదాయించారు.ఆయన వారందరికీ సమస్యను వివరించడంతో వారంతా శాంతించారు.

# ఘనంగా జివిఆర్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్, ఏప్రిల్ 7(నినాదం న్యూస్):** మానకొండూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయం గడి లో ఘనంగా, బీఆర్ ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జివి రామ కృష్ణారావు జన్మదిన వేడుకలు. జరిగినవి జివిఆర్ తో కేకు కటింగ్ చేపించిన ముఖ్య అతిథి మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినిపల్లి వినోద్ కుమార్, ఈ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, మాజీ జెడ్పి చైర్మన్ తుల ఉమ , జెడ్పిటీసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు ఆడప శ్రీనివాస్ , బీఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జి గుర్రం కిరణ్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, మాజీ సర్పంచులు రొడ్డ పృథ్విరాజ్, రామంచ గోపాల్ రెడ్డి, ఎనగందుల సుదర్శన్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్ ఇతర గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాషాయతీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్, యువజన సంఘాల నాయకులు

**శంకరపట్నం బీజేపీ లో భారీ చేరికలు...**
**పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎంపీ బండి సంజయ్.**

**జమ్మికుంట, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్)** శంకరపట్నం మండలానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాజాపాష, యువజన సంఘాల నాయకులు ఆదివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి



ఆహ్వానించారు. బిజెపిలో చేరిన వారిలో ఖాజా పాష, తెలంగాణ ఉద్యమకారుడు రాసమల్ల శ్రీనివాస్, అర్కండ్ల, కేశవపట్నం మాజి ఉప సర్పంచులు చెర్ల శ్రీనివాస్, బొంగోని కుమార్, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్, యువజన నాయకులు, పంజాల అనీల్ గౌడ్, కునారపు శ్రీనాథ్, బైరి రాజు, బొంతల రవి, మెడిశెట్టి రాజేష్, గుర్రం పవన్, రాసమల్ల సుధాకర్, రాసమల్ల రాజు, జూపల్లి రమేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు, ఎంపిటీసి ఎనుగుల అనీల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, సీనియర్ నాయకులు దొంగల రాములు, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ

**జమ్మికుంట ఏప్రిల్ 7(నినాదం న్యూస్):**మే13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో "మన ఓటును ప్రజలనూ, ప్రజస్వామ్యాన్నీ , రాజ్యాంగాన్నీ గౌరవించే పార్టీకే వేద్దాం" అనే స్లోగన్‌తో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేశారు.దేశంలో రోజు రోజుకూ విద్వేష రాజకీయాలు పెరిగిపోతున్నాయి. రాజ్యాంగం అన్నా, ప్రజల హక్కులన్నా పాలకులకు కనీస గౌరవం లేని పరిపాలన కేంద్రంలో కొనసాగుతున్నది. నిరుద్యోగం, పేదరికం, దేశ ఆర్థిక స్థితి గతులు రోజు రోజుకూ దిగజారిపోతున్నాయి. దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీలు లేకుండా చేయడం, మత విద్వేషాలు రెచ్చగొట్టడం, హక్కుల గురించి మా



ట్లాడే వారి గొంతు నొక్కడం మనం చూస్తున్నాము. కాబట్టి, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రజల మధ్య అనేక రకాల విద్వేషాలను సృష్టించే రాజకీయ పార్టీలను ప్రజలు ఆదరించకూడదని విజ్ఞప్తి చేస్తున్నాం. రాజ్యాంగాన్ని, ప్రజలను గౌరవించే పార్టీలను గెలిపించాలని కోరుతున్నాం. అటువంటి పార్టీలు లేకపోతే నోటా కైనా ఓటు వేయాలి తప్ప, పొరపాటున కూడా ప్రజల మధ్య విద్వేషాలను సృష్టించే పార్టీలను పాలకులుగా ఎన్నుకోకూడదని కోరుతూ మా ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్యేదాకా మానవ హక్కుల వేదిక రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి ప్రచారం నిర్వహిస్తుంది. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరిగిన ప్రచారంలో మానవ హక్కుల వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు ముక్క ఐలయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ అచ్యుత్ కుమార్, ఎం కిరణ్, సదానందం కొత్తూరు కుమార్ లు పాల్గొన్నారు.

# వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

**చింతపల్లి, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం నల్లగొండ జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్మన్ బండా నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వ సభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామానికి,అవాసానికి మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలని అధికారులకు ఆమె సూచించారు.గ్రామాలలో తాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు.



# వడగాల్పులకు గురి కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07 (నినాదం న్యూస్)** జిల్లాలో ఎన్నడూ లేని విధంగా ఎండలు వడగాల్పులు విస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. అత్యవసర పనులు ఉంటే తప్ప మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు బయట తిరగవద్దని, క్రమం తప్పకుండా మంచినీరు తాగుతూ ఉండాలని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు ఎండల్లో బయటికి వెళ్లవద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితిలో బయటికి వెళ్ళిన గొడుగులు, తల పై టోపీ ధరించాలి. ఓ.ఆర్.ఎస్ తాగాలని వడదెబ్బ తగిలినట్లు ఏ మాత్రం అనుమానం వచ్చిన వెంటనే ఒ ఆర్.ఎస్ నీళ్ళు తాగుతూ వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రతి ఆశా, అంగన్వాడీ కార్యకర్తల వద్ద ఒ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వడదెబ్బకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొబ్బరి నీళ్లు, కలిగిర పళ్ళు, మోసంబి పళ్ళు వంటివి తరచుగా తీసుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో వడగాల్పులు తీవ్రత అధికమయ్యే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున జిల్లా ప్రజలు వడదెబ్బ సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



# ముస్లిం సోదరుడుకు కన్నీటి వీడ్కోలు



**మహేశ్వరం, ఏప్రిల్ 7 ( నినాదం న్యూస్):** కడ్తాల్ మండలం గ్రామ పంచాయతీకి చెందిన ముస్లిం సోదరుడు ( 56) అంత్యక్రియలు మండలం ఆవరణలో నిర్వహించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ను ఆదివారం మృతి చెందారు. ఈ క్రమంలో ఆయన బంధువులు స్నేహితులు అభిమానులు మసీద్ మధ్య పార్థివ దేహాన్ని ఆవరణ శ్మాశానవాటికకు తరలించారు. తన భౌతిక కాయాన్ని పెద్ద సంఖ్యలో వచ్చి కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్, నేనావత్ భీక్యా నాయక్, సీనియర్ నాయకులు నరేష్ నాయక్ తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం అధ్యక్షులు హన్మ నాయక్ భౌతిక కాయాన్ని దర్శించుకుని నివాళులర్పించారు. ఆయన వినలేని సేవలు చిరస్మరణీయమని అనుబంధాన్ని గుర్తు గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు వచ్చి అంత్యక్రియల కొనసాగించారు.

# ఆశయ సాధనకు గూడూరు నారాయణరెడ్డి చిరస్మరణీయం



**మహేశ్వరం, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం పార్టీ సీనియర్ నాయకులు ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్ రెడ్డి తండ్రి గూడూరు నారాయణరెడ్డి దశదినకర్మ ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం అధ్యక్షులు వాంకడోవత్ హన్మనాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిచ్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ కడ్తాల్ మండలం అధ్యక్షులు నేనావత్ భీక్యా నాయక్, స్థానిక నాయకులు అభిమానులు స్నేహితులు బంధువులు కుటుంబ సభ్యులు నాయకులతో హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ … ఆశయసాధనకు గూడూరు నారాయణరెడ్డి చిరస్మరణీయమన్నారు. విద్యార్థులకు ఉన్నంత స్థాయికి విద్యలలో అంచెలంచెల ఎదుగుతూ తోటివారిని తన ఆలోచన సహాయ శక్తులతో నాణ్యమైన విద్యను అందించి కుటుంబ సభ్యులతో కష్టసుఖాలతో పాలు పంచుకుంటూ ముందుండేవారిని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు అధ్యక్షులు కార్యకర్తలు సభ్యులు పెద్దలు స్థానిక పార్టీ నాయకులు తదితరులు హాజరయ్యారు

# రిసెప్షన్ వేడుకల్లో భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్



**మహేశ్వరం, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని కొత్ర ఎక్స్ రోడ్ వద్ద వి జె ఆర్ ఫుడ్ విలేజ్ ఎదురుగా కొత్తపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్ (కె ఎల్ ఆర్) రామావత్ అంజమ్మ రామావత్ థావర్యా కుమారుడు వంశీ – అఖిల రీసెప్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ లు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతకు ముందు పలు నాయకులు రాజకీయవేత్తలు ఉద్యోగస్తులు స్నేహితులు బంధువులు హాజరై నూతన దంపతులని ఆశీర్వదించారు. సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు పెద్దలు తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పాత సైకిల్‌ను... ఎలక్ట్రికల్ సైకిల్‌గా మార్చిన బాలుడు...

**అద్భుత సృష్టి... పదివేల తో ఔరా అనిపించిన విష్ణు వర్ధన్...విష్ణువర్ధన్ టాలెంటును అభినందిస్తున్న ప్రజలు...**

**కోదాడ,ఏప్రిల్ 7(నినాదం న్యూస్):** కోదాడ పట్టణానికి చెందిన ఓ బాలుడు అతి తక్కువ ధరలోనే ఓ ఎలక్ట్రిక్ సైకిల్ తయారు చేసి ఔరా అనిపించాడు. కేవలం రూ.10,000 ల ఖర్చుతో ఎలక్ట్రికల్ సైకిల్ తయారుచేసారు... దేశంలో టాలెంట్ కు కొదవలేదని ఆర్థిక సహాయం అందిస్తే అద్భుతాలు సృష్టించేందుకు చాలామంది యువతరం ముందుకు వస్తుందని ఈ బాలుడు నిరూపించాడు. కోదాడ లో నయనగర్ కాలనీకి చెందిన చెందిన పాలిటెక్నిక్ విద్యార్థి ముప్పాళ్ళ విష్ణు వర్ధన్ తన వాహనంలో బ్యాటరీని బిగించి పాత సైకిల్‌ను ఎలక్ట్రిక్ సైకిల్‌గా మార్చాడు.అనంతగిరిలో ని అనురాగ్ కాలేజ్ లో డిప్లొమా కంప్యూటర్స్ లో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కళాశాలకు వెళ్లాలంటే సుమారు 15 కిలోమీటర్లు సైకిళ్లపై ప్రయాణించడం కష్టతరమవుతుందని, బైక్ కొనాలని అనుకున్నాడు,కానీ అతని ఆర్థిక పరిస్థితి అలా చేయకుండా అడ్డుకుంటుంది తన సైకిల్‌ను మానవ శక్తికి బదులు బ్యాటరీలతో పనిచేసే ఎలక్ట్రిక్ సైకిల్‌గా మార్చాలనే తలంపు కలిగి ఉన్నాడు. ఆలోచన రాగానే అతను చర్యకు దిగాడు. హెడ్ లైట్, మోటార్, బ్యాటరీ, మ్యూజిక్ సిస్టమ్, స్పీడ్ కంట్రోల్ సిస్టమ్ తీసుకొచ్చాడు. అతను సైకిల్ కు మోటార్ బ్యాటరీలకు జోడించాడు. బ్రేక్‌లలో రేసింగ్ , స్పీడ్ కంట్రోల్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశాడు. రాత్రి వేళల్లో రైడింగ్‌ను ఇబ్బంది లేకుండా చేయడానికి, విష్ణు వర్ధన్ హ్యాండిల్‌కు సౌండ్ సిస్టమ్‌ను జోడించి, ఆపై హెడ్‌లైట్‌ను జోడించారు.విష్ణు వర్ధన్ తన సైకిల్‌ను ఎలక్ట్రిక్ సైకిల్‌గా మార్చడానికి రూ. 10,000 వెచ్చించానని, అలా చేయడం వల్ల తను కాలేజ్ కి వెళ్ళి రావటం తేలికగా ఉందని తెలియజేశాడు. స్థానికులు అతని ప్రయత్నాలను గమనించి, సమయానుకూలంగా నిర్ణయం తీసుకున్నందుకు అతనిని ప్రశంసించారు.కృషి పట్టుదల కు తోడు నైపుణ్యం ఉంటే మనిషి దేనినైనా సాధించగలడు అని నిరూపించాడు.

**అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోని పుట్ట మధు**

# ఇప్పుడు రైతుదీక్ష చేయడం విడ్డూరం

**శ్రీధర్ బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు**

**ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్**



**రామగిరి ఏప్రిల్ 07 నినాదం న్యూస్:** మంథనిలో ఆదివారం రైతుదీక్ష చేసిన జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ప్రభుత్వంపై, మంత్రి శ్రీధర్ బాబు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను రామగిరి ఎంపిపి అరెల్లి దేవక్కకొమురయ్య గౌడ్ ఖండించారు. గత వర్షాకాలంలో ఆకస్మిక వరదలు వచ్చి పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయినప్పుడు పదివేల రూపాయల నష్ట పరిహారం ఇస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా నేటికీ రైతులను ఆదుకోలేదని., ఆనాడు రైతుల పక్షాన మాట్లాడని పుట్ట మధు ఈరోజు రైతుల పట్ల కపట ప్రేమ చూపిస్తున్నాడని అన్నారు. పదేళ్ల పాటు చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ ను పడావు పెట్టిన పుట్ట మధు రైతుల గురించి మాట్లాడటం అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉందని దుయ్యబట్టారు. రైతులకు నీళ్ళు విడుదల చేసినప్పటికీ దాన్ని రాజకీయం చేసి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాడని., అయినా అతన్ని ఇప్పుడు మంథని నియోజకవర్గంలో ఎవరూ నమ్మే పరిస్థితి లేదని అన్నారు. మంథని ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్న శ్రీధర్ బాబు ని అనవసరంగా విమర్శిస్తే ఊకునేదే లేదని హెచ్చరించారు.

## ధర్మ సమాజ్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు గా బొచ్చు నాగరాజ్



**పరకాల ఏప్రిల్ 7 (నినాదం న్యూస్)** :పరకాల మండల కేంద్రంలో ధర్మరాజు పార్టీ మండల స్థాయి సమీక్షా సమావేశం లో జిల్లా అధ్యక్షులు రమేష్ మహారాజ్ గారు మండల కమిటీ సభ్యుల ఏకగ్రీవ తీర్మానం తో మండల అధ్యక్షులు గా బొచ్చు నాగరాజు ని ఎన్నుకోవడం జరిగింది.నాగరాజ్ మాట్లాడుతూ ఇంత పెద్ద బాధ్యతను నా పై పెట్టిన రాష్ట్ర ఆదినాయకులు విశారదన్ మహారాజ్ కి జిల్లా అధ్యక్షులు రమేష్ మహారాజ్ కి ధన్యవాదములు తెలియజేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలే కాకుండ అగ్రకులలో ఉన్న పేదలకు సైతం అందుబాటులో ఉంటానని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షలుగా బొచ్చు హరీష్,ప్రధాన కార్యదర్శి గా మంద శ్రీకాంత్, కోశాధికారి,కృష్ణ,కార్యదర్శిగా ప్రశాంత్, శ్రీకాంత్,బాలు,అజయ్,నిశాంత్, కళ్యాణ్ లు పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలతో వాహనాల తనిఖీలు



**కేసముద్రం ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** కేసముద్రంలో కేంద్ర బలగాలతో ఎస్సై వంశీధర్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తుగా ముమ్మర చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో వాహనా తనిఖీలను నిర్వహించారు.